ప్రజాశక్తి

మంగళవారం 18 ఫిబ్రవరి 2025   8 పేజీలు





గుంటూరు   పల్నాడు

ర(క్త)హదారులు

- పెరుగుతున్న ప్రమాదాలు
- ప్రాణాలు కోల్పోతున్న అభాగ్యులు





చేబ్రోలు మండలంలో వద్ద ప్రమాద స్థలిలో మృతదేహాలు.. ప్రమాదానికి గురైన ఆటో



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. రాజుపాలెం మండలం నెమలిపురి వద్ద ఆదివారం తెల్లవారుజామున కారును లారీ ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలీ, కుమారులు మృతి చెందారు. ఈ ఘటన మరవక ముందే నారాకోడూరు-బుడంపాడు మధ్య ఆటోను ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో ముగ్గురు మహిళా వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ముప్పాళ్ల మండలం బొల్లవరం శివారు మాదల మేజర్ కాల్వ వద్ద ఈనెల 9వ తేదీ సాయంత్రం ట్రాక్టరు తిరగబడి నలుగురు మహిళా కూలీలు దుర్మరణం పాలయ్యారు. గత నెల 31వ తేదీ రాత్రి స్థానిక ఏటుకూరు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్ని ముగ్గురు యువకులు మృతి చెందారు. గుంటూరులో ఆదివారం ఒక వృద్ధురాలు, ఒక యువకుడి వేర్వేరుగా ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు.

ఇలా రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. ఒకేసారి ముగ్గురు కంటే ఎక్కువ మంది మృతి చెందితేనే ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు కొంత వరకు స్పందిస్తున్నారు. ఒకరిద్దరు చనిపోతే పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించక పోవడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. రహదారులు సరిగా ఉండకపోవడం, మద్యం మత్తులో డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్లకూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, నియంత్రణ లేకపోవడం, భారీ వాహనాలు కూడా వేగనియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. వేకువ జామున జరిగే ప్రమాదాల్లో మంచు, నిద్ర మత్తు సమస్యలు కూడా ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. మృతులతో పాటు తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల పాలైన పరిస్థితి దుర్భరంగా మారుతోంది. నెలల తరబడి మంచానికి పరిమితం కావాల్సి వస్తోంది. తద్వారా ఆర్థిక, మానసిక సమస్యలు ఎదురవుతున్నాయి. గుంటూరు జిల్లాలో 2023లో 413 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందితే 611 మంది గాయపడ్డారు. 2024లో 433 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందగా 865 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోగా 70 మంది వరకు గాయపడ్డారు. పల్నాడు జిల్లాలో గతేడాది 400 ప్రమాదాల్లో 360 మంది, ఈ ఏడాది ఇప్పటి వరకు 25 మంది మృతి చెందారు. ప్రమాదాల్లో ఆప్తులను, కన్న వారిని, కట్టుకున్న వారిని కోల్పోయి ఎన్నో కుటుంబాలు మానసిక క్షోభకు గురవుతున్నాయి. ప్రమాదాల నివారణకు రవాణ, పోలీసు శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.



కోటప్పకొండ తిరునాళ్లపై మంత్రి పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26న రాష్ట్ర పండుగ అయిన కోటప్పకొండకు తిరునాళ్లకు వచ్చే వారికి అసౌకర్యం కలుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తిరునాళ్ల నేపథ్యంలో కొండపైన, కొండ పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యేతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికార్లను ఆదేశించారు. 20 లక్షల మందికి వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. అదే విధంగా సమాచార మార్పిడి లోపం లేకుండా మైక్ ప్రచార కేంద్రం నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగ, ఏర్పాటుతోపాటు నీడ కోసం టెంట్లు, రవాణ, పారిశుధ్యం తాత్కాలిక వసతి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. కోటప్పకొండను రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

వైస్ చైర్మన్ పదవి టిడిపి పరం

ఉన్నం భారతి ఏకగ్రీవవం - ఎన్నికకు 15 మంది గైర్హాజరు

టిడిపిలోకి చైర్మన్ సహా 15 మంది వైసిపి కౌన్సిలర్లు

8లో



ఆస్పత్రి ఎదుట ఆందోళన చేస్తుకుటుంబీకులు, బంధువులు

చెవికి ఆపరేషన్ చిన్నారి మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆస్పత్రి ఎదుట తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మృతి చెందిన ఆదిత్య (ఫైల్).. ఆపరేషన్‌కు ముందు ఆడుకుంటూ..



వినికిడి లోపం నేపథ్యంలో కాక్లియర్ ఇంప్లాటేషన్ ఆపరేషన్ చేసే క్రమంలో మూడేళ్ల చిన్నారి మృతి చెందగా ఆస్పత్రి ఎదుట మృతుని కుటుంబీకులు ఆందోళనకు దిగారు. వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన విక్రమ్ ఆదిత్య (3) పుట్టుకతో వినికిడి లోపం ఉండడంతో పలు హాస్పిటల్‌లో పరీక్షలు చేయించిన అనంతరం నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో ఇటీవల చేర్చారు. చిన్నారికి జ్వరం రావడంతో జ్వరం తగ్గిన తర్వాత రావాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేస్తామని చెప్పి రూ.1.50 లక్షలు అడిగారని, రూ.50

▶ 2లో



నరసరావుపేటలో సిడిపిఓ కు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నాయకులు

మాట నిలబెట్టుకోకుంటే చలో అసెంబ్లీ

హామీల అమలు కోసం అంగన్వాడీల ధర్నాలు - అధికారులకు వినతులు

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్‌వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గుంటూరు జిల్లాలోని పలు మండలాలు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సోమవారం ధర్నాలు చేసి అధికారులకు వినతిపత్రాలిచ్చారు. గుంటూరులోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ, సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీలు 42 రోజులుపాటు సమ్మె చేసిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం 2024 జులై నెల నుండి నుండి జీతాలు పెంచుతామని, మినీ



గుంటూరులో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అంగన్వాడీ సెంటర్లను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చుతామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇంతవరకు హామీని అమలు చేయలేదని అన్నారు. గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీలను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ

▶ 2లో



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

'పది' పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతవరణంలో, సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. పరీక్షలు వచ్చేనెల 17న ప్రారంభం అవుతాయని, రంజాన్ దష్ట్యా మార్చి 31 లేదా ఏప్రిల్ 1 వరకు కొనసాగుతాయన్నారు. జిల్లాలో 470 పాఠశాలలకు సంబంధించి రెగ్యూలర్ విద్యార్థులు 29,499 మంది, ప్రైవేటుగా 961 మంది విద్యార్థులు మొత్తం 30,460 మంది విద్యార్థులు 150 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలుంటాయని చెప్పారు. పరీక్షలకు సంబంధించిన కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ స్టోరేజ్ సెంటర్, డిస్టిబ్యూషన్ సమయంలో సాయుధ పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. మెటీరియల్ తరలింపునకు అవసరమైన వాహనాలను విద్యాశాఖకు అందించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 114 సెక్షన్ అమలు చేసి, సమీప ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, పోలీస్ శాఖతో అవసరమైన బందోబస్తు ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యాశాఖ, రెవెన్యూ,

▶ 2లో

మాట నిలబెట్టుకోకుంటే చలో అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. గుంటూరు నగరంలో హెల్పర్ పోస్టు ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం సిడిపిఒ కష్ణవేణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి యూనియన్ గుంటూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు చిన్న వెంకయామ్మ అధ్యక్షత వహించగా నాయకులు పద్మ, బాజీబి, కష్ణకుమారి, ప్రసన్న, సంకీర్తి, జానీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పీడీ కార్యాలయం వద్ద ధర్నాలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి మాట్లాడారు. అనంతరం సిడిపిఒ ఉమామహేశ్వరికి వినతి పత్రం అందజేశారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, యూనియన్ నాయకులు నిర్మల, మాధవి, విజయలక్ష్మి, తులసి, పద్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.



ప్రజాశక్తి - ప్రత్తిపాడు

స్థానిక ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు ప్రేమలత మాట్లాడారు. హామీలను అమలు చేయకుంటే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండగా సమ్మె శిబిరాలకు వచ్చి మద్దతిచ్చిన వారు ఇప్పుడు విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ, సూపర్వైజర్ పోస్టులు భర్తీకి చర్యలు చేపట్టడం లేదని, జిల్లాలో యూనియన్ ఆందోళన చేపట్టిన తర్వాత హెల్పర్ పోస్టు ప్రమోషన్లు నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. కరీమున్, శ్రీవాసవి, శశికళ, అనురాధ, పద్మ, పార్వతి పాల్గొన్నారు.



ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక అంగన్వాడి కార్యాలయం వద్ద నిరసనలో సిఐటియు నాయకులు వి.దుర్గారావు, ఎం.బాలాజీ మాట్లాడారు. మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మారుస్తూ జీవో ఇవ్వాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. నాయకులు హేమలత, రుక్మిణి, సరళ, సుజాత, మేరీ, కోటేశ్వరి పాల్గొన్నారు.

ఆపరేషన్ తర్వాత చిన్నారి మృతి

(మొదటి పేజీ తరువాయి)

వేలకు ఒప్పందం కుదుర్చుకుని చెల్లించామని చిన్నారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. జ్వరం తగ్గిన అనంతరం ఆదివారం రాత్రి కాక్లియర్ ఇంప్లాంట్స్ శస్త్ర చికిత్స చేయగా చిన్నారి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. ఆపరేషన్‌కు కొంత సమయం ముందు కూడా తమ బిడ్డ సెల్‌ఫోన్‌తో ఆడుకున్నాడని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆస్పత్రి ఎదుట బైటాయించారు. అయితే ఆరోపణలను వైద్యులు ఖండించారు. ఆపరేషన్ చేస్తున్న సమయంలో చిన్నారికి హఠాత్తుగా ఫిట్స్ రావడం మృతికి కారణమన్నారు. అనంతరం గుండెకు సంబంధిత సమస్యతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హాస్పిటల్ ఏఓ పి.సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరు కార్మికులు దుర్మరణం



ప్రజాశక్తి తెనాలి

రెక్కాడితే కాని గాని డొక్కాడని కుటుంబంలో పెను విషాదం చోటుచేసుకుంది. పొట్ట కూటి కోసం కూలికి వెళ్లిన కుటుంబ యజమాని మరణ వార్త ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో నింపింది. భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికుడిని విద్యుత్ షాక్ రూపంలో మృత్యువు కబళించింది. పట్టణ టు టౌన్ సిఐ రాముల నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం కొల్లిపర మండల కేంద్రా నికి చెందిన కేశన గోపి (34) భవన నిర్మాణ కార్మికునిగా జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు కుమార్తె లు ఉన్నారు. గోపిరాజు సోమవారం పనిలో భాగంగా స్థానిక ఐతా నగర్ చాకలి ఐలమ్మ పార్కు ఎదురుగా ఉన్న ఓ ప్రయి వేటు భవన నిర్మాణంలో నిమగ్నమయ్యారు. గోడలకు ప్లాస్టరింగ్ చేసే విధానంలో భాగంగా పరంజా కట్టేందుకు బాదులను ఉపయోగిస్తున్నారు. అందులో ఒకటి పచ్చిగా ఉన్న విషయం గమనించని గోపి పరంజా కట్టేందుకు ప్రయత్నించగా అది హైటెన్షన్ వైరుకు తగలడంతో గోపి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతర కార్మికులు గమనించి కుటుంబ సభ్యుల కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిఐ సహ కార్మికుల ద్వారా వివరాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో సరైన జాగ్రత్తలు తీసుకోక పోవటంతో ప్రమాదం సంభవించిందన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి - వినుకొండ



విద్యుత్ శాఖ సంబంధించి ఒక కార్మికుడు మతి చెందిన సంఘటన పట్టణంలోని కారంపూడి రోడ్డు అపార్ట్మెంట్ వద్ద జరిగింది. బీహార్ రాష్ట్రానికి చెందిన పవన్ కుమార్ (23) నాలుగు నెలల క్రితం బీహార్ రాష్ట్రం నుంచి కొందరు కార్మికులు పనుల నిమిత్తం వినకొండకు వచ్చారు. అపార్ట్మెంట్లో ప్లాట్లకు టైల్స్ పనిచేస్తున్నారు. పవన్ కుమార్ టైల్స్ కరెంటు గాడి కొడుతుండగా తీగ తగిలి విద్యుత్ షాక్ సంబంధించి పడిపోయాడు. తోటి కార్మికుల సహాయంతో వినుకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే కార్మికుడు పవన్ కుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పట్టణ పోలీసులు సంఘటనా స్థలిని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేశారు.

పర్యావరణంపై హిందూ కాలేజీలో సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న రామారావు, గంగాధర్‌రావు

స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో వక్షవిభాగం, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్తంగా డాక్టర్ టీఎస్ రామారావు మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ కె, గంగాధర్‌రావు హాజరై మాట్లాడుతూ విచ్చేసి పర్యావరణ పరిరక్షణలో అందరి బాధ్యత ఉందని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకులు ప్రొఫెసర్ ఎమ్ ఎన్ వి ప్రసాద్ సుస్థిరాభివద్ధిలో తీసుకోవాల్సిన చర్యల గురించి విపులంగా ప్రసంగించారు. ఏఎన్‌యుయే పర్యావరణ విభాగ అధిపతి ఏవివి యస్ స్వామి గారు జీవవైవిధ్య సంరక్షణ అన్న అంశంపై ప్రసంగించారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకష్ణమూర్తి, ఇతర అతిధులు పర్యావరణంపైన వ్యాసాల పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫీవర్ హాస్పిటల్ సూపర్ డెంట్ పల్మనాలజిస్ట్ ప్రొఫెసర్ ఎస్.రఘు ప్రసంగిస్తూ వాయు కాలుష్యం వల్ల వచ్చేటప్పుడు ఊపిరితిత్తుల సమస్యల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎం ప్రసాద్ , పొల్యూషన్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు మహమ్మద్ నజీనా , వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గారావు, వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డాక్టర్ టీఎస్ రామారావు మెమోరియల్ అవార్డులను నగదు బహుమతిని బహుకరించారు.

ఆకట్టుకున్న కపిరాజు నాటక ప్రదర్శన

ప్రజాశక్తి - ఏఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫ్యాకల్టీ ఆఫ్ పర్ఫామెన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ మూడు రోజుల నాటక ఉత్సవాలు సోమవారం అటహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రదర్శనలను విసి కే.గంగాధరరావు ప్రారంభించారు. ఇందులో భాగంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులు, అవార్డులు పొందిన నాటిక ప్రదర్శన లికపిరాజులి ప్రదర్శించారు. ఈ నాటిక డాక్టర్ ఎంఎస్ చౌదరి దర్శకత్వంతో రూపుదిద్దుకుంది. ప్రదర్శనపై వీసీతోపాటు రిజిస్ట్రార్ సింహాచలం చక్కటి విశ్లేషణ అందించారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు కావాల్సినటువంటి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

చోరీ చేసుల్లో నలుగురు అరెస్టు - 24 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



వాహనాల పరిశీలిస్తున్న ఎస్పి సతీష్‌కుమార్

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి రూ.11 లక్షల విలువైన 22 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక రత్నగిరి కాలనీకి చెందిన వెలివోలు వెంకటేశ్వర్లు 2023-24 సంవత్సరాలల్లో 25 దొంగతనాలు చేశాడు. 22 ద్విచక్ర వాహనాలు, రైళ్లలో మూడు చోట్ల బంగారం, నగదు బ్యాగ్ లు దొంగిలించినట్టు ఎస్పి తెలిపారు. గుంటూరులోని నాలుగు పోలీసు స్టేషన్లు,గుడివాడ రైల్వేపోలీసు స్టేషన్ల పరిధిలో ఇతనిపై 40 చోరీ కేసులు ఉన్నాయన్నారు. మరో నిందితుడు లంకెలకూరపాడుకు చెందిన ఎం.సీతారెడ్డి ఓఎల్ఎక్స్ ద్వారా వాహనాలు కొని విక్రయిస్తుంటాడు. రెండేళ్లక్రితం వలివేలు వెంకటేశ్వర్లుతో ఏర్పడిన పరిచయం ద్వారా ద్విచక్రవాహనాలను తీసుకుని విక్రయించి కమిషన్లు పొందుతూ ఉంటాడు. మరో ఇద్దరు నిందితులు సంగం .జాగర్ల మూడికి చెందిన మహ్మద్ అబ్దుల్ రషీద్, దాసరిపాలెంకు చెందిన చల్లా గోపి అనే ఇద్దరు చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో పలు నేరాల్లో ఉన్నారని ఎస్పి తెలిపారు. గుంటూరు,పల్నాడు జిల్లాలోని 9 పోలీసు స్టేషన్ల పరిధిలో రషీద్‌పై 26 కేసులు, చల్లాగోపిపై 11 చోరీ కేసులు ఉన్నాయని ఎస్పి వివరించారు. అదనపు ఎస్పి సుప్రజ, డిఎస్పి శివాజీరాజు పాల్గొన్నారు.

స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఆత్మకూరు నిర్మలా కాన్వెంట్ సమీపంలోని స్క్రాప్ వ్యాపార సంస్థలో సోమవారం సాయంత్రం అగ్నిప్రమాదంలో వ్యాపార సంస్థలో సుమారు రూ.లక్ష స్క్రాప్ అగ్ని ప్రమాదానికి గురైంది. వ్యాపార సంస్థ ఆవరణలోని స్క్రాప్‌లో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో సంస్థ యజమాని బాపనపల్లి ఏడుకొండలు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వర్లు సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఆకతాయిలు సిగరెట్ కాల్చి వేయడం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని ఫైర్ అధికారులు తెలిపారు.

కాల్వలో నుండివ మూడ్రోజుల తర్వాత బయటకు



ప్రజాశక్తి - తెనాలి : తోపుడు బండి పై వ్యాపారం చేస్తున్న వ్యక్తి మూడు రోజుల క్రితం స్వల్ప అస్వస్థకు గురై కాలువలో పడిపోయాడు. విధి నిర్వహణలో ఉన్న హోంగార్డులు సోమవారం అతనిని గుర్తించి బయటకు తీసుకువచ్చారు. మార్కెట్ ప్రాంతంలో వృద్ధుడు సుభాని తోపుడు బండిపై పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. మూడు రోజుల క్రితం మూత్ర విసర్జనకు కాలువ ఒడ్డుకు వెళ్లిన సుభాని అస్వస్థతకు గురై స్పృహ కోల్పోయి కాలువలో మేట వేసిన వ్యర్థాలపై పడిపోయాడు. స్పృహలోకి వచ్చిన తర్వాత కూడా కాలువ నుంచి బయటకు వచ్చే సాహసం చేయలేక అక్కడే ఉండిపోయాడు. తిండి తిప్పలు లేక నీరసించి, కనీసం పెద్దగా కేకలు వేసే పరిస్థితి కూడా లేదు. అయితే అక్కడ స్థానికులు సుభానిని గుర్తించిన హోంగార్డులు చందు నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పేరయ్యకు విషయం తెలిపారు. వెంటనే స్పందించిన వారు ముగ్గురు కాల్వలోకి దిగి వృద్ధుడిని బయటకు తీసుకువచ్చారు.

'పది' పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ శాఖ అధికారులతో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం పనులు, తాగునీటి ఏర్పాటుకు మున్సిపల్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద వైద్యశిబిరాలు ఏర్పాటుతోపాటు వేసవి నేపథ్యంలో డీహైడ్రేషన్‌కు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల విద్యార్థుల అవసరం మేరకు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. జవాబు పత్రాలను ఆలస్యం లేకుండా వెంటనే పోస్ట్ చేసేలా పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్ష కేంద్రాలు వద్ద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మాల్ ప్రాక్టీస్ , కాపీయింగ్ జరగకుండా విద్యా శాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని చెప్పారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ ఎన్.ఎస్‌కె.ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, డిఇఒ సి.వి.రేణుక వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయా లు అయిన సంఘటన ప్రత్తిపాడు మండల పరిధిలోని యనమదల గ్రామ ఎన్‌హెచ్ 16లో చోటు చేసుకుంది. ఎస్ఐ నాగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం గుంటూరుకు చెం దిన వెన్నపూస బ్రహ్మారెడ్డి తన ట్రక్కు ఆటోను తీసుకొని బాడుగ కోసం చిలక లూరిపేటకు వెళుతున్నాడు. వెనుక నుంచి వస్తున్న ఇన్నోవా వాహనం ముందు టైర్ పగలడంతో అదుపు తప్పి ఎదురు ఉన్న ఆటోని గుద్దటం వల్ల ఆటో కింద పడింది.



ప్రమాదానికి గురైన ట్రక్కు ఆటో

అందులో ఉన్న బ్రహ్మారెడ్డిని జిజిహెచ్‌కి అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ తీగ తగిలి రైతుకు గాయాలు

ప్రజాశక్తి–ఈపూరు

వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్‌తీగ తగిలి మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు చీద సుబ్బారావు కాలికి తీవ్ర గాయాలయిన సంఘటన సోమవారం జరిగింది. సుబ్బారావు కంది పొలానికి ఆదివారం రాత్రి కాపలాకు వెళ్ళాడు. పొలం సమీపంలో బహిర్భూమికి వెళ్ళగా వేటగాళ్లు అడవి జంతువుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి గాయపడి స్పృహ కోల్పోయాడు. అక్కడే మాటు వేసిన వేటగాళ్లు సుబ్బారావు చనిపోయాడని భావించి కొంత దూరం అడవి ప్రాంతంలోకి ఈడ్చు కెల్తుండగా పక్క పొలంలో ఉన్న బంధువు ఆంజనేయులు సుబ్బారావును పలకరించేందుకు కేకలు వేయటంతో వేట గాళ్లు సుబ్బారావును వదిలేసి పరారయ్యారు. కొంతసేపటికి తేరుకున్న సుబ్బారావు ఆంజనేయులు వద్దకు చేరుకొని జరిగిన విషయాన్ని తెలిపారు. క్షతగాత్రుడిని ఆటోలో వినుకొండ ఆస్పత్రి తరలించి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గుంటూరు తరలించారు. ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా ప్రమాదం జరిగిన ప్రదేశంలో వేటగాళ్లు ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలను పరిశీలించి విచారణ చేపట్టారు.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE, SENIOR DIVISION, NARASARAOPET
SOP No. 2/2025

Between :
Marella Padma and 2 others ... Petitioners
VS
HDFC Bank Main Branch, Chennai and another ..... Respondents

పై నెంబరు పిటీషన్‌ను పిటీషనర్స్ ప్రతివాదులపై దాఖలు చేసుకుని వున్నారు. సదరు పిటీషనర్స్‌కు సక్సెషన్ సర్టిఫికెట్ జారీ చేయుటకు ఎవరికైనా అభ్యంతరములు వున్నచో ది. 4-3-2025 తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా తీర్మానించబడును.

కోర్టువారి అనుమతితో

వాయిదాతేది : 04-03-2025

ఇట్లు
M.Harish Kumar,
Advocate,
Narasaraopet,
Cell : 9000727483

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
SOP 5/2023
మహాజన నోటీసు

నా క్లయింటు గుడిపాటి నాగభారతి బర్త : వెంకట జనార్ధనరావు, డోర్ నెం. 9-3-48, బ్రాహ్మణవీధి, విజయవాడ-1.

Vs

To
1) The Branch Manager, Union Bank of India, Phirangipuram Branch, Phirangi puram, Guntur District.
2) Maddula Kavitha W/o Suresh, D.No. 8/49, Phirangipuram Village, Phirangi puram Mandal, Guntur District.
3) Addepalli Chaitanya D/o Venkateswara Rao, D.No. 8/49, Phirangipuram Village, Phirangi puram Mandal, Guntur District.

పై SOP No. 5/2023 గా నా క్లయింట్ గోల్డ్‌లోన్ A/c No. 43130018004871 అద్దెపల్లి వెంకటేశ్వర్లు రూ.20,000/- Union Bank of India, Phirangipuram Branch నిమిత్తమై Succession OP దాఖలు చేసియున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం కోర్టు 2, 3 వారలు సమ్మన్లు తీసుకోని కారణంగా ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా సమన్ నోటీసు జారీ చేయడమైనది. ది. 29-02-2025 2, 3వ ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ అబ్యంతరాలు తెలుపుకొన గలరు. లేనియెడల పిటీషనర్‌కి అనుకూలంగా తీర్మానించబడును.

వాయిదా : 29-02-2025

Bh. Siva Sankar,
Advocate
Vijayawada.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ గోవిందు రాధాకృష్ణ తండ్రి చిన్న కోటయ్య రెసిడెన్స్ ఆఫ్ పురుషోత్తమ పట్నం అనువారి నుండి సమాచారం పొంది తెలియజేయునది. ఏమనగా "ది టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" అధీకృత అధికారి వారు ప్రకటించిన స్థిరాస్తి యొక్క అమ్మకము కొరకు నోటీసు పబ్లికేషన్ దాఖలు చేసి గమనిక నందు టి.సి.హెచ్.ఎఫ్.ఎల్, (ఓ.ఎస్. నెం. 244/2023) కి వ్యతిరేకంగా థర్డ్ పార్టీ దాఖలు చేసిన దావా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పెండింగ్‌లో ఉన్నది. ఈ కేసులో టిసి హెచ్‌ఎఫ్ఎల్ కి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదని ప్రకటించి ఉన్నారు. సదరు ప్రకటనలోని స్థిరాస్తి విషయమై చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కండిషన్ అటాచ్‌మెంట్ చేయబడినది. సదరు ఐ.ఏ.నెం.1301/2023 ఇన్ ఓ.ఎస్.నెం. 244/2023 నందు అటాచ్ ది పిటీషన్ షెడ్యూల్ ప్రాపర్టీ సబ్జెక్టు టూ మార్ట్‌గేజ్ అని ఉత్తర్వలివ్వబడి ఉన్నది. అలాగే సబ్-రిజిస్ట్రార్ చిలకలూరిపేట వారికి కూడా తెలియ జేయబడి మరియు సంబంధిత రిజిస్టర్ చిలకలూరిపేట ఆఫీసులో కోర్టు వారి ఉత్తర్వు నమోదు కాబడి ఉన్నదని యవన్మందికి తెలియజేయడమైనది. **షెడ్యూలు..** నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ చిలకలూరిపేట సబ్‌రిజిస్టర్, చిలకలూరిపేట మున్సిపల్ బ్లాక్ నెంబర్ 35 పసుమర్రు గ్రామం డి.నం. 869/సి.1, మున్సిపల్ డోర్ నెం. 35-471 ఆర్.సి.సి. రెండు అంతస్తుల భవనము నకు హద్దులు.. తూర్పు ఎన్ హెచ్ 5 రోడ్డు మార్జిన్ 39 అ. దక్షిణం కుంచాల అన్నపూర్ణ హద్దు 134 అ. పడమర కొమ్మినేని రెసిడెన్సి అపార్ట్‌మెంట్ హద్దు 38 అ. ఉత్తరం కోటప్పకొండ రోడ్డు మార్జిన్ హద్దు 134 అ. ఈ హద్దుల మధ్య 573.22 చదరపు గజాల స్థలము అందులో నిర్మితమైన ఆర్.సి.సి, డాబా ఇల్లు...

ఇట్లు
పోతుల వెంకటేశ్వరరావు (వెంకట్),
న్యాయవాది,
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురు, చిలకలూరిపేట,
పల్నాడు జిల్లా..522616, సెల్ నెం.9440207917

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం:108/2023

బిట్వీన్:-
కందిమళ్ళ శ్రీదేవి ....వాది
వర్సెస్
నర్రా వీరబ్రహ్మం ....ప్రతివాదులు

To
నర్రా వీరబ్రహ్మం తండ్రి పేరు ఆదిశేషయ్య,
తాతపూడి గ్రామము, చిలకలూరిపేట మండలం,
పాత గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల ప్రోనోటు దావాను వాది దాఖలు చేసి పై తెలిపిన చిరునామాదారులైన మీకు ఎన్నిమార్లు దావా సమన్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టుద్వారా కూడా చేరనందున మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ, ది.24-02-2025న ఉదయం 10.30 ని.లకు పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో దావాను మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయటమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:- 24-02-2025

యమ్.రవీంద్రనాథ్‌రెడ్డి
పూరిమిట్ల జాన్‌బాబు
తులసి.రాజేష్
వాది తరపు న్యాయవాదులు,
పర్చూరు

మహారాజ శ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
O.S NO: 155 of 2021

బిట్వీన్
గద్దె మల్లికార్జునరావు, ...వాది
Vs
1. ఎం వెంకట్రావు.
2. ముసులూరి చైతన్య తేజ
3 ఎం. నరసింహారావు. ....ప్రతివాదులు

To,
D2. ముసులూరి చైతన్య తేజ,
తండ్రి : వెంకటరావు, వయసు 23 సంవత్సరాలు,
శాంతి నివాస్ అపార్ట్మెంట్, 2 క్రాస్ రోడ్డు, 4 లైన్,
విద్యానగర్, గుంటూరు జిల్లా.

పై నెంబరు గల దావా లో శ్రీ కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తము ది 25-02-2025 వ తేదీకి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టు లో ఉదయం 10.30 ని:లకు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని హజరయి మి యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలయును.లేనిచో మీ పైపరోక్షముగా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులమేరకు
వాయిదా తేదీ. 25-02-2025

శ్రీ బి.ఎల్. చిన్నయ్య,
వాది తరుపు న్యాయవాది,
సత్తెనపల్లి .
సెల్ :9848771757

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు :: బాపట్ల
ఐ.ఎ.నెం.1089/2024 ఇన్ ఐ.పి. నెం. 1/2020

బిట్వీన్:
చాన్ బాషా బేగ్ .... పిటీషనర్
అండ్
1. ఆలపాటి నాగరాజు
2. ఆలపాటి చైతన్య ..... రెస్పాండెంట్స్

To
R-1) ఆలపాటి నాగరాజు, తండ్రి రామకృష్ణరావు,
బిజినెస్, డోర్ నెం.16-5-17, మసీద్ రోడ్,
పొన్నూరు టౌన్, గుంటూరు జిల్లా.

ఈ నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీ పై అండర్ సెక్షన్ 151 సి.పి.సి (పిటీషనర్ వైపు సాక్ష్యం రీఓపెన్ చేయుట కొరకు) పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు రెండు పర్యాయములు నోటీసులు పంపించినను సదరు కోర్టు వారి నోటీసులను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయ వలసినదిగా ఆదేశించివున్నారు. కావున మీరు ది.04-03-2025 న ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయముగా కానీ, లేదా పరోక్షముగా కాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరటమైనది. లేనిచో మీ పరోక్షములో విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగ తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 04-03-2025

పొన్నూరు
ది. 15-02-2025

ఇట్లు
మల్లెల ఈరేసు
పిటిషనర్ తరుపు అడ్వకేటు
పొన్నూరు, గుంటూరు జిల్లా

IN THE HONOURABLE COURT OF THE 4th ADDITIONAL DISTSRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM
M.V.O.P No 80/2023

Between:
Tolapi Venkataramana, ...Petitioners/ Petitioners
And:
Chirumamilli Venkataramana
& Others ...Respondents/ Respondents

To,
Respondent No.1:-
Chirumamilli Venkataramana,
S/o. Sambasivarao, aged about 38 years, Choweary by Caste, R/o Budampadu Viliage, Gunturu District, driver of Lorry bearing Registration No.AP-07-TT-8489.

NOTICE

Please Take notice that the above matter stands posted on 28/03/2024 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **28-03-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P.V. RAMANA DAYAL
ADVOCATE,
SRIKAKULAM.

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెం:108/2023

బిట్వీన్:-
కందిమళ్ళ శ్రీదేవి ....వాది
వర్సెస్
నర్రా వీరబ్రహ్మం ....ప్రతివాదులు

To
నర్రా వీరబ్రహ్మం తండ్రి పేరు ఆదిశేషయ్య,
తాతపూడి గ్రామము, చిలకలూరిపేట మండలం,
పాత గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా.

పై నెంబరు గల ప్రోనోటు దావాను వాది దాఖలు చేసి పై తెలిపిన చిరునామాదారులైన మీకు ఎన్నిమార్లు దావా సమన్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టుద్వారా కూడా చేరనందున మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ, ది.24-02-2025న ఉదయం 10.30 ని.లకు పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో దావాను మీపరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయటమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:- 24-02-2025

యమ్.రవీంద్రనాథ్‌రెడ్డి
పూరిమిట్ల జాన్‌బాబు
తులసి.రాజేష్
వాది తరపు న్యాయవాదులు,
పర్చూరు

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు :: బాపట్ల
ఐ.ఎ.నెం.1090/2024 ఇన్ ఐ.పి. నెం. 1/2020

బిట్వీన్:
చాన్ బాషా బేగ్ ..... పిటీషనర్
అండ్
1. ఆలపాటి నాగరాజు
2. ఆలపాటి చైతన్య ..... రెస్పాండెంట్స్

To
R-1) ఆలపాటి నాగరాజు, తండ్రి రామకృష్ణరావు,
బిజినెస్, డోర్ నెం. 16-5-17, మసీద్ రోడ్,
పొన్నూరు టౌన్, గుంటూరు జిల్లా

ఈ నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీ పై ఆర్డర్ 7 రూల్ 14 (1) సి.పి.సి (పిటీషనర్ దాఖలు చేసిన పత్రాలు కోర్టువారు స్వీకరించుట కొరకు) పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు రెండు పర్యాయములు నోటీసులు పంపించినను సదరు కోర్టు వారి నోటీసులను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయవలసినదిగా ఆదేశించివున్నారు. కావున మీరు ది.04-03-2025 న ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా పరోక్షముగా కాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరటమైనది. లేనిచో మీ పరోక్షములో విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగ తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 04-03-2025

పొన్నూరు
ది. 15-02-2025

ఇట్లు
మల్లెల ఈరేసు
పిటిషనర్ తరుపు అడ్వకేటు
పొన్నూరు, గుంటూరు జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, సత్తెనపల్లి.
O.S. No. 670/2022

బిట్వీన్ :
దగ్గుబాటి సాయి ..... వాది
అండ్
సోమేపల్లి నరసింహారావు ... ప్రతివాది

టు,
సోమేపల్లి నరసింహారావు, తండ్రి : పున్నయ్య, నివాసం : డోర్ నెం. 15-10-11, వడ్డవల్లి, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దావా దాఖలు చేయగా మీకు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారాను సమన్లు పంపియున్నారు. మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 19-02-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా యిందు మూలంగా తెలియజేయడమైనది. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడును. ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 19-02-2025

ఇట్లు
శ్రీ పి.వి. నరసింహశాస్త్రి,
వాది తరపు న్యాయవాది,
సత్తెనపల్లి.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) వారి కోర్టు :: బాపట్ల
ఐ.ఎ.నెం.1091/2024 ఇన్ ఐ.పి. నెం. 1/2020

బిట్వీన్:
చాన్ బాషా బేగ్ ..... పిటీషనర్
అండ్
1. ఆలపాటి నాగరాజు
2. ఆలపాటి చైతన్య .....రెస్పాండెంట్స్

To
R-1) ఆలపాటి నాగరాజు, తండ్రి రామకృష్ణరావు,
బిజినెస్, డోర్ నెం. 16-5-17, మసీద్ రోడ్,
పొన్నూరు టౌన్, గుంటూరు జిల్లా

ఈ నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీ పై ఆర్డర్ 18 రూల్ 17 & సెక్షన్ 151 సి.పి.సి (పిటీషనర్ /P.W.1 ను కోర్టువారు రీకాల్ చేయుట కొరకు) పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు రెండు పర్యాయములు నోటీసులు పంపించినను సదరు కోర్టు వారి నోటీసులను తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియజేయవలసినదిగా ఆదేశించివున్నారు. కావున మీరు ది.04-03-2025 న ఉదయం 10:30 నిమిషములకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా పరోక్షముగా కాని హాజరు అయి మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరటమైనది. లేనిచో మీ పరోక్షములో విచారించి తీర్మానించదరని ఇందు మూలముగ తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 04-03-2025

పొన్నూరు
ది. 15-02-2025

ఇట్లు
మల్లెల ఈరేసు
పిటిషనర్ తరుపు అడ్వకేటు
పొన్నూరు, గుంటూరు జిల్లా

IN THE HONOURABLE COURT OF THE 4th ADDITIONAL DISTSRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM
M.V.O.P No 80/2023

Between:
Tolapi Venkataramana, ...Petitioners/ Petitioners
And:
Chirumamilli Venkataramana
& Others ...Respondents/ Respondents

To,
Respondent No.1:-
Chirumamilli Venkataramana,
S/o. Sambasivarao, aged about 38 years, Choweary by Caste, R/o Budampadu Viliage, Gunturu District, driver of Lorry bearing Registration No.AP-07-TT-8489.

NOTICE

Please Take notice that the above matter stands posted on 28/03/2024 for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honorable court on **28-03-2025 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

P.V. RAMANA DAYAL
ADVOCATE,
SRIKAKULAM.

దావాసమన్లు

IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:191/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Chilaka Satyanandham….. Defendant
To.
Chilaka Satyanandham,S/o.Atchaiah,
R/o.#25-26-45, 2nd Line, Joseph Nagar,
Lalpuram Road, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:11-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:11-03-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.



ఫిర్యాదులపై అలసత్వం వద్దు : జెసి

ప్రజాశక్తి-నకరికల్లు

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని.. వాటిపై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే హెచ్చరించారు. సోమవారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ భూముల రీ సర్వే జరుగుతోందని, గత ప్రభుత్వ హయాంలో పేదలకు పంచిన ఇళ్ల పట్టాల పరిశీలన చేపడుతున్నట్లు చెప్పారు. రైతులందరూ మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ వారు అందించే రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్డులను పొంది ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, రాయితీలను పొందాలన్నారు. మండలంలోని చల్లగుండ్ల , దేచవరం, రూపెనగుంట్ల గ్రామాలలో167 హైవే విస్తరణ పనులలో భూమిని కోల్పోయే రైతుల ఖాతాలలో నెల రోజుల్లోగా డబ్బులు జమ చేస్తామని తెలిపారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయం వద్ద అమ్మకాలు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటల ఉత్పత్తులను పరిశీలించారు. పశువుల ఘనామృతం, జీవామృతం ద్వారా పండించే ఆకుకూరలు, కూరగాయలను కొనుగోలు చేసి మార్కెట్లో వీటి ధర ఎంత పలుకుతుందని రైతుల నుంచి వివరాలను సేకరించారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన సహాయం కావాలన్నా తప్పక అందిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ పుల్లారావు, డిప్యూటీ తాహసీల్దార్ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

యూరియా కృత్రిమ కొరత సష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి సబ్ డివిజన్ ఇన్చార్జి సహాయ వ్యవసాయ సహాయకులు ఎస్.శ్రీధర్ రెడ్డి డీలర్లను హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణంలో ఎరువులు దుకాణాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుతం సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలో రబీ సీజన్లో 2 వేల ఎకరాల్లో వరి, 5500 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేశారని తెలిపారు. పంటలకు అవసరం మేరకు రైతు సేవా కేంద్రాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల్లో యూరియా ఎరువుల ఇండెంట్ పెట్టినట్లు చెప్పారు. రెండు రోజుల్లో అవసరం మేరకు యూరియా నిల్వలు అన్ని రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రైవేటు డీలర్లు కూడా ప్రస్తుతం వారి వద్ద ఉన్న యూరియా ఎరువులను రైతులకు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించినట్లయితే వారి పై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలీసు అధికారులతో న్యాయాధికారుల సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వచ్చే నెల 8న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి సోమవారం స్థానిక న్యాయస్థాన భవనాల ఆవరణలో పోలీసు అధికారులతో న్యాయాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మార్చి 8న స్థానిక న్యాయస్థానం భవనాలు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు స్థానిక అదనపు సీనియర్ సివిల్ న్యాయాదికారి కె. మధుస్వామి తెలిపారు.

విద్యావంతుల నోట..

లక్ష్మణరావు మాట!



- శాసనమండలి ఎన్నికల్లో విజయం కేఎస్‌దే..
- అందరి అభిప్రాయం అదే..
- మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపిస్తామని నమ్మకంగా చెబుతున్న ఉద్యోగులు, విద్యావంతులు
- జోరుగా ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాలు

ప్రజాశక్తి - వినుకొండ

సమాజంలోని వివిధ వర్గాల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించే కెఎస్ లక్ష్మణ్‌రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తామని ఉద్యోగులు, మేధావులు, విద్యావంతులు చెబుతున్నారు. స్థానిక శావల్యపురంలో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బ్యాంకులు, ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్పటల్స్ వివిధ కార్యాలయాల్లో కరపత్రాలు పంచుతూ లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బోడపాటి అప్పారావు, శ్రీనివాస్ సింగ్, బోనగిరి వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి చిన్న వెంకయ్య, గణపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్మణరావుకే తమ మద్దతు అని తెలియజేశారు.



ప్రజాప్రయోజనాలే లక్ష్మణరావు ఎజెండా

చిలకలూరిపేట : రాజకీయ నాయకుల మాదిరి లక్ష్మణరావుకు ఇతర ఎజెండాలేమీ లేవని.. కేవలం ప్రజాప్రయోజనాలే ఎజెండా అని సీఐటీయూ మండల



ముప్పాళ్ల: ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకులు మార్పుల వెంకటరెడ్డి, చింతపల్లి నాగమల్లేశ్వరరావు, గారా జాలయ్య మండలంలోని మాదల గ్రామంలో రెండో రోజు ఓటర్లను కలిసి అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటును లక్ష్మణరావుకు వేయవలసినదిగా కోరారు.

పల్నాడు జిల్లా : నరసరావుపేట కోర్టు ప్రాంగణంలో కేఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నరసరావుపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది బి.సలీం మాట్లాడుతూ ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్‌తో పాటు కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, ఇతర ప్రజా సంఘాలు బలపరిచిన ప్రజా నాయకులు, సమర్థవంతమైన నేత కె.ఎస్ లక్ష్మణరావు గెలుపు ప్రజా పోరాటాలకు అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు డి శివకుమారి, రబ్బాని, సిలార్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.



చీఫ్‌విప్ జీవీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : ప్రజాసంఘాలు

ప్రజాశక్తి - వినుకొండ

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్‌లక్ష్మణరావు పట్ల ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేసిన విమర్శలు వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పిడిఎఫ్ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కే.ఎస్ లక్ష్మణరావు గెలుపును కాంక్షిస్తూ సోమవారం పుతుంబక వెంకటపతి భవన్‌లో యుటిఎఫ్, ప్రజా సంఘాల సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను పిడిఎఫ్ సంఘాలు ఎక్కడా విమర్శించలేదని గుర్తు చేశారు తాము హుందా రాజకీయాలు మాత్రమే చేస్తున్నామన్నారు 2007 నుంచి ఎమ్మెల్సీగా బాధ్యతలు



నిర్వహించిన కేస్ లక్ష్మణరావు శాసనమండలిలో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామన్నారు విద్యారంగం బలోపేతానికి లక్ష్మణరావు అనేక విధాలుగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 117 జీవోను రద్దు చేయాలని చట్టసభల్లో లక్ష్మణరావు చేసిన పోరాటాన్ని మరిచారా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా టిడిపి రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలిచినా. ఉపాధ్యాయుల సమస్యల గురించి ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 14 ఏళ్ల ఎమ్మెల్సీ జీవితంలో కేఎస్ లక్ష్మణరావు ఎవరినీ విమర్శించలేదని స్పష్టం చేశారు. కరోనా సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయులను ఆదుకునేందుకు లక్ష్మణరావు చేసిన కృషి గుర్తు చేసుకోవాలని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కేఎస్ లక్ష్మణరావు పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా లక్ష్మణ్ రావు ని గెలిపించేందుకు గ్రాడ్యుయేట్ ఓటర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్సీగా గెలిచి సమస్యలపై పరిష్కార దిశగా పోరాడిన వ్యక్తి లక్ష్మణరావని తెలిపారు. సమావేశంలో జిల్లా కోశాధికారి రవిబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ డివి. లింగయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ జిలాని, సిఐటియు నాయకులు హనుమంత్ రెడ్డి, ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పల్నాడులో 56,964 మంది పట్టభద్ర ఓటర్లు

- సజావుగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు
- మీడియాతో కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పల్నాడు జిల్లాలో 37,831 మంది పురుష ఓటర్లు, 19,139 మహిళా ఓటర్లు కలిపి మొత్తం 56,964 మంది పట్టభద్రులు ఓటు హక్కు పొందారని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, కోటప్పకొండ తిరునాళ్ల, ఇంటర్మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై మాట్లాడుతూ పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జిల్లాలో 90 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహించేందుకు రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 503 మందిని ఎంపిక చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 400 మంది పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పోలింగ్ నిర్వహించే సిబ్బందికి సోమవారం తొలి శిక్షణ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ఈ నెల 22 న మరోసారి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. పోలింగ్ కోసం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంగా ఎస్.ఎస్.ఎన్ కళాశాలను ఎంపిక చేశామన్నారు.

22 నాటికి కోటప్ప కొండ తిరునాళ్ల ఏర్పాట్లు పూర్తి....

ఈ నెల 26న నిర్వహించనున్న కోటప్పకొండ తిరునాళ్ల కోసం ఏర్పాట్లను ఫిబ్రవరి 22 లోగా పూర్తి చేయనున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ప్రకారం ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. శివరాత్రి మరుసటి రోజే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉండబోతున్నందున నరసరావు పట్టణంలో పోలింగ్ పూర్తయ్యే వరకూ ప్రభల తిరుగు ప్రయాణానికి ఆంక్షలుంటాయన్నారు.

పరీక్షలలో భయం తొలగించేందుకు స్ఫూర్తి..

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులలో భయం పోగొట్టేందుకు జిల్లాలో ఫిబ్రవరి 20 నుంచి 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిపుణులతో ఆన్ లైన్ విధానంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని విద్యార్థులను ఒత్తిడికి గురి చేయకుండా తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో 'స్ఫూర్తి' పోస్టర్ ను విడుదల చేశారు.



బాలికల సంక్షేమ హాస్టళ్లలో సిసి కెమెరాలతో ' రక్ష '..

జిల్లాలోని అన్ని బాలికల సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన భద్రత కోసం 'రక్ష ' పేరుతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. మరో 15 రోజుల్లో అన్ని బాలికల హాస్టళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం జిల్లాలో పలు వినూత్న కార్యక్రమాలు స్వయంగా జిల్లా కలెక్టర్ చేపట్టనున్న కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. ప్రతి నెలా 3వ శనివారం గ్రామ స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంతో పాటు ప్రతి నెలా ఒక గ్రామంలో ఒక గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తామని సంక్షేమ హాస్టళ్లలో రాత్రి బస చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, మండల ప్రత్యేక సైతం వారంలో ఒక రోజు సంక్షేమ హాస్టళ్లలో రాత్రి బస చేయాలన్నారు. పూర్తి స్థాయిలో చెత్త నుంచి సంపద సష్టి కేంద్రాలను వినియోగంలోకి తీసుకుచ్చేందుకు చర్యలు చేపడతామని, గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడి అధిగమించేందుకు పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక యధావిధిగా కొనసాగుతుందని, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో, నియోజక వర్గ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీదారులకు ఉచితంగా అర్జీలు రాయడంతో పాటు దాతల సహాయంతో భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా రెవిన్యూ అధికారి మురళి, డిఇఓ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి కళాకారుడు శేషగిరిరావు కన్నుమూత

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు నామతోటి శేషగిరి రావు (95) ఆదివారం రాత్రి అనారోగ్యంతో ఆయన స్వగృహంలో కన్నుమూశారు. అనారోగ్యంతో పది రోజులుగా ఇంటి వద్దే ఉంటున్నారు. 2016లో ఆయన భార్య మృతి చెందారు. వీరికి సంతానం లేకపోవడంతో తమ్ముని కొడుకు నామ తోటి అయ్యప్ప వద్ద ఉంటున్నారు. శేషగిరిరావు గ్రామంలో తొలితరం కమ్యూనిస్టు నాయకు లైన పిడికిటి నారాయణమూర్తి, గుడివాడ జగన్నాథంతో కలిసి గ్రామంలో జరిగే పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడమే కాక, ప్రజానాట్యమండలి కళాకారుడిగా విప్లవ గీతాలు ఆలాపించేవారు. శేషగిరిరావు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు నాగ పోగు విజయరాజు, నల్లపు కిషోర్ బాబు, బత్తుల సంసోను, గుడివాడ సామ్యవాదం, పల్లె భార్గవ్, జెట్టి రాంబాబు, ఎస్.కె. కరిముల్లా ఉన్నారు.



శేషగిరిరావు (ఫైల్) నివాళులర్పిస్తున్న పి. కృష్ణ, డి. వెంకటరెడ్డి

లక్ష్మణరావు గెలుపు కోసం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు నగరంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి ప్రజల కోసం పనిచేసే మంచి వ్యక్తి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. చట్ట సభలలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కెఎస్ లక్ష్మణరావు గెలుపు ఎంతో అవసరం ఉందన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే వారు లేకపోతే ప్రజా సమస్యలను పట్టించుకునే వారే ఉండరన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులతో పాటు, రైతులు, స్థానిక సమస్యలపై నిరంతరం ప్రభుత్వాలతో పోరాడుతూనే ఉన్నారన్నారు. నగరంలో పాత గుంటూరు, గుజ్జనగుండ్ల, నల్లచెరువు, గోరంట్ల, సాయిబాబా రోడ్డు తదితర ప్రాంతాల్లో సోమవారం పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యం సూర్యారావు, యం భాస్కరయ్య, బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు, బి సుధాకిరణ్, కాశీం షహీద్, కాశిం వలి, ఏ నికల్సన్, ఇల్లూరి బాబురావు, కె.గంగాధర్, ఎల్.అరుణ, జి రమణ, కె.సుధీర్, కార్తీక్, టి శ్రీనివాస్, వై.కష్ణకాంత్, ఏ యశ్వంత్, రాజేష్ పాల్గొన్నారు



ప్రచారంలో ప్రజా సంఘాల నాయకులు



ప్రచారంలో ప్రజాసంఘాల నాయకులు

లక్ష్మణరావుకు మద్దతుగా పాలపర్రులో ప్రచారం

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న, అన్ని ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పాలపర్రు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఉద్యోగులు, ప్రజల సమస్యల మీద నిరంతరం మండలిలోనూ, ప్రజా వేదికలపై తన గళాన్ని వినిపించే లక్ష్మణరావు కు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు అభివృద్ధి, ఇతర సమస్యలపై చేస్తున్న ప్రజా పోరాటాలకు లక్ష్మణరావు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, కొత్త వెంకట శివరావు, కొమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించుకుందాం

తాడేపల్లి: నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే ప్రస్తుత ఎమ్మెల్సీ లక్ష్మణ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని తాడేపల్లి పట్టణంలోని వివిధ చోట్ల జరిగిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పట్టభద్ద్రులను ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆయా ప్రాంతాల్లో ఆయనకు సానుకూల స్పందన వ్యక్తమైంది. సోమవారం మహానాడులో కొట్టే కరుణాకర్ రావు, బొబ్బిలి రామారావు, ఎస్కే బాషా పాల్గొన్నారు. ఉండవల్లి జిల్లా పరిషత్ పాఠశాలలు, శివాలయాల వద్ద ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వల్లభాపురం వెంకటేశ్వరరావు, కాపవరపు రామకష్ణ, పాల్గొన్నారు. తాడేపల్లి పట్నంలోని డోలాస్‌నగర్, గాంధీనగర్‌లో ఇంటింటా తిరిగి ఓట్ల అభ్యర్థించారు. ప్రజాసంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, బి అంకయ్య, వై యహెూ శోవ, ఎం.చెన్నయ్య, వై.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

లక్ష్మణరావు గెలుపు అందరి బాధ్యత

మేడికొండూరు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేఎస్‌లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకష్ణ ప్రచార కార్యక్రమము సోమవారం జరిగింది. నిస్వార్థపరుడు, సమాజ అభివద్ధి కోసం నిరంతరం పోరాడుతుండేవాడు, అటువంటి లక్షణ రావు ఈ కాలంలో చట్టసభలలో అవసరం గనుక ప్రథమ ఓటు ముద్ర వేసి మెజార్టీతో గెలిపించాలని కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ కరపత్రాలు పంచుతూ మండలంలోని పాలడుగు, యలవర్తిపాడు గ్రామాల్లో ప్రచారం చేశారు.



ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ సంజన

తిరుణాళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి చేబ్రోలు : మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే తిరుణాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెనాలి సబ్ కలెక్టర్ సంజన అన్నారు. సోమవారం వడ్లమూడి క్వారీ తిరునాళ్ల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారుల కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంజన సింహాభక్తుల అభిషేకాలు, దర్శనాలు, మంచి నీటి వసతి, పారిశుద్ధ్య నిర్వ హణ ఏర్పాట్లు, ఎలక్ట్రికల్ ప్రభల బరువు సామర్థ్యము ఎత్తు, ట్రాఫిక్ నియంత్రణ, వెహికల్స్ పార్కింగ్ అంశాలపై అధికారులతో సమీక్షించారు. శ్రీబాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అధికారులను శాఖల వారీగా విడిది స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని, తిరునాళ్లకు వచ్చే ప్రజలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. శివరాత్రి ఉత్సవాల్లో మొదటిరోజు పశువుల ప్రదక్షిణ, రెండవ రోజు వాహనాల ప్రదక్షిణ, పూజలు, మూడవ రోజు భక్తుల అభిషేకాలు మహా శివరాత్రి వేడుకలు ఉంటాయని ఆలయ ఈవో రామకోటేశ్వరరావు తెలిపారు.



శ్రీధర్ బాబుకు వినతి సమర్పిస్తున్న విలేకరుల సంఘాలు

తెనాలిలో జర్నలిస్టుల నిరసన

ప్రజాశక్తి తెనాలిరూరల్

జర్నలిస్టులపై దాడులను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్లు సంయుక్తంగా సోమవారం నిరసన వ్యక్తం చేశాయి. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేఖరి ఎం.రామారావుపై దాడిని ఖండిస్తూ తెనాలి కలెక్టర్ కార్యా లయంలో డివిజన్ పరిపాలన అధికారి బి.శ్రీధర్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన టిడిపి మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాలనాయుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణకు ప్రభు త్వం శ్రద్ధ వహించాలని, రక్షణ చట్టాలను అమలు చేయాలని కోరారు. రాజకీయ పార్టీల నేతలు వారిపై వార్తాపరమైన అభియోగాలు ఏమైనా ఉంటే వార్త రాసిన విలేకరులపై చట్ట బద్ధమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించాలి గాని భౌతిక దాడులకు దిగటం హేయమైన చర్య అన్నారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి అంబటి శ్యామ్ సాగర్ మాట్లాడుతూ అధికారపార్టీ తప్పొప్పులను ప్రజలకు తెలియ పరచాల్సిన బాధ్యత విలేకరులపై ఉంటుందని గుర్తు చేశారు. వేణుగోపాల నాయుడును ఇప్పటి వరకు పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంపై అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రజాశక్తి తెనాలి డివిజన్ ఇంచార్జి ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ ఘటనను రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు ఖండించారని ఇప్పటికైనా ప్రభుత్వం దాడి చేసిన వేణుగోపాలనాయుడుపై చర్యలు తీసు కోవాలన్నారు. విలేకరులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తిసర్క్యు లేషన్ ఇంచార్జి విఎస్ఆర్సి మూర్తి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సభ్యులు శేషంప్రదీప్, నాగమల్లేశ్వరరావు, మారిశెట్టి భాస్కర్, దుర్గాప్రసాద్, నరసింహ, తెనాలి ఫెడరేషన్ నాయకులు ఎస్ఎస్ జాహీర్, సిహెచ్ చంద్రశేఖర్, అచ్యుత సాంబశివరావు, దేవరపల్లి నాగరాజు, ఉన్నాం భూషణం, దేవరపల్లి రవి కిరణ్, శ్రీరామ్ సుభాష్, కె. నాగరాజు పాల్గున్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మధుమూర్తి, తదితరులు

ఆర్‌బిఆర్‌లో ఎఐసిటిఇ బూట్‌క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, మినిస్ట్రీ అఫ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త సహకారంతో వాధ్వాని ఫౌండేషన్ నేతత్వంలో ఐదు రోజుల పాటు జరుగనున్న ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ బూట్ క్యాంపు సోమవారం ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ప్రారంభం అయ్యింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ చైర్మన్ ప్రొఫెసర్.కె.మధుమూర్తి హాజరై మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో ముఖ్య పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు తమ ముందున్న సమస్యలను ఛాలెంజ్‌గా తీసుకొని వినూత్న ఆలోచనలతో నూతన పరిష్కార మార్గాలను శోధించాలన్నారు. ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఇంచార్జి వీసీ డాక్టర్ కె.గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలే పెట్టు బడులుగా మారి, నూతన స్టార్టప్‌లకు బీజం వేయాలని ఆకాంక్షించారు. అవేరా ఏ.ఐ మొబిలిటీ ఫౌండర్ అండ్ సిఈఓ డాక్టర్ ఏ.వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా స్టార్టప్‌లను నెలకొల్పాలని సూచించారు. ఇటువంటి శిబిరాలు ఆలోచనలను కొత్త బాటలు వేయడానికి ప్రేరణను కలిగిస్తాయని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు దోహదపడే ఆవిష్కరణలు చేయాలని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కష్ణప్రసాద్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఐసిటిఈ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఇంజ నాగ భీమ లింగేశ్వర్ రెడ్డి, వాధ్వాని ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు, బిల్లులు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి, పెదనందిపాడు

మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఏడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న జీతాలు, సరుకుల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారి ముద్దన శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి షేక్ షమీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించిన కార్మికులకు ఏడు నెలల నుంచి, ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన వారికి ఐదు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని తెలిపారు. సరుకుల బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బిల్లులు చెల్లించక పోవడం వల్ల వడ్డీలకు అప్పులు తెచ్చి పిల్లలకు భోజనం వండాల్సి వస్తోందనీ, అందువల్ల తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. వెంటనే జీతాలు, బిల్లులు చెల్లించి ఇబ్బందులను తొలగించాలని కోరారు. రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యం నాణ్యతగా ఉండటం లేదని, అన్నం ముద్దగా అవుతోందని, నాణ్యమైన బియ్యం అందించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు మర్రిలక్ష్మి, కొరివి విజయ లక్ష్మి, కె శివ లీల, స్వర్ణ ధనలక్ష్మి, యలమర్తి లక్ష్మీ ఈశ్వరి, ఎన్ ధనలక్ష్మి, టి.అనూష, రైతు సంఘం నాయకులు కొత్త వెంకటశివరావు, నల్లమోతు రాజేంద్ర పాల్గొన్నారు.



ఎంఇఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నెహ్రూ నికేతన్‌లో నేటి నుండి అకడమిక్ ఎక్స్ పో



వివరాలు వెల్లడిస్తున్న మురళి కాంత్, గీతా కాంత్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్‌లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రిఫ్లెక్షన్స్ పేరిట వరుసగా నాలుగు రోజులు అకడమిక్ ఎక్స్పో నిర్వహించనున్నట్లు ఆ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ చెప్పారు. విద్యాసంస్థల ఆవరణలో సోమ వారం వారు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలను తల్లిదండ్రుల సమక్షంలో వారే వివ రించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో మేధస్సును పెంచేందుకు, నేర్చుకున్న పాఠ్యాంశాలను స్థిరంగా గుర్తుంచుకునేం దుకు ఉపయోగపడతాయన్నారు. మారు తున్న విద్యా వ్యవస్థలో తల్లిదండ్రుల పాత్ర కూడా ప్రధానమైందనీ, వారు ఈ కార్య క్రమాలను వీక్షించడం ద్వారా విద్యార్థు లకు మరింత ప్రోత్సాహాన్ని ఇవ్వగలుగుతారని చెప్పారు. రెండో తరగతి నుంచి 5వ తరగతి వరకు గల ప్రతి విద్యార్థి వేదికపై పాఠ్యాంశాలను వివరించడం ప్రత్యేకతగా చెప్పారు. సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పక్కాగా అమలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నట్లు ఎంపీడీవో ఫణికుమార్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు, బడుల్లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విగ్రహాలకు ముసుగులు వేసినట్లు చెప్పారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లును పరిశీలించినట్లు తెలిపారు. బ్యానర్లు కూడా తొలగించినట్లు తెలిపారు. మోడల్ కోడ్ మేరకు అందరు నడుచుకోవాలన్నారు. నియమావళి ఉల్లంఘనలు ఏమైనా జరిగితే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

18 నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

ప్రజాశక్తి- మాచర్ల

పురపాలక సంఘ పరిధిలో ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక క్యాంపులను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని జెండా చెట్టు బజార్, పూర్ణయ్య, షెడ్ బజార్, రోప్‌వే కాలనీ సచివాలయాల నందు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేవారు, 0-5, 15-17 వయస్సువారి బయోమెట్రిక్ ఆప్‌డేట్‌ల కోసం ఉచితంగా సేవలు అందిస్తారని తెలిపారు. డాక్యుమెంట్ మార్పు, అక్షర దోషాలు, ఫోన్ నెంబర్, చిరునామా మార్పులకు రూ.50లు ఫీజు తో సేవలు అందిస్తారని పేర్కొన్నారు.ఈ విషయాలు గమనించి పట్టణ ప్రజలు ఆధార్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని దినాలు కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. సత్తెనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఫారం ఫాండ్, ఇంకుడు గుంతలు, వంద రోజులు పని కల్పించడం, సరాసరి వేతనం, క్యాటిల్ షేడ్స్, శ్రమశక్తి సంఘాలు, హౌసింగ్ 90 రోజుల పని దినాలు, ఉద్యాన వన పంటలు, లేబర్ బడ్జెట్ గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎంపీడీవో బి. శ్రీనివాస్ రెడ్డి, రాజుపాలెం ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, నకిరేకల్లు ఎంపీడీవో జి.కాశయ్య, సత్తెనపల్లి ఇన్చార్జి ఏపిడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలతో చీడపీడల నివారణ

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకృతి వ్యవసాయ విధానంలో మిరపలో అంతర పంటలు సాగు చేయడం ద్వారా చీడపీడలను నివారించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మహిళా రైతు నాశిన పద్మావతి సాగుచేసిన మిరప పొలాలను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిరపలో అంతర పంటలుగా ఉల్లి, ముల్లంగి, కొత్తిమీర, బంతి వేయడం ద్వారా వాటి నుంచి వచ్చే ఘాటైన వాసనకు నల్ల తామర పురుగు ఉద్ధృతి తగ్గుతుందన్నారు. మిరప పంట చుట్టూ రక్షణ పంటగా మొక్కజొన్న వేయడం ద్వారా మిత్ర పురుగుల వ్యాప్తి పెరిగి పంటను ఆశించే పేను బంక, ఎర్రనల్లి, తెల్ల దోమ, పచ్చ దోమ ఉద్ధృతి తగ్గుతుందన్నారు. అంతర పంటల సాగు చేయడం ద్వారా భూమిలో వివిధ రకాల వేరు వ్యవస్థలు వృద్ధి చెంది సూక్ష్మజీవులకు ఆవాసమై భూమి సారవంతం అవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో రైతులే తమ పంటకు కావలసిన ఎరువులను తయారు చేసుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. పద్మావతి వ్యవసాయ క్షేత్రంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరాకు 12 క్వింటాలు దిగుబడి వచ్చిందన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని తహసీల్దార్ ఎ.నళిని, కె.ప్రభాకరరావు ప్రారంభించారు. ఈ పంటల ద్వారా ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- బరిలో 25 మంది అభ్యర్థులు...
- 38 ప్రాంతాలలో 90 పోలింగ్ కేంద్రాలు
- బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా పోలింగ్ : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 27 న జరగనున్న శాసనమండలి ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు పోలింగ్ నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ఈ.వి.ఎంలు వాడారని, ఈ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులతో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మార్పును గమనించి బ్యాలట్ బాక్సుల నిర్వహణపై అవగాహన కల్పించుకోవాలన్నారు. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారన్నారు. ప్రాధాన్యతా క్రమంలో 1,2,3 గుర్తించాలన్నారు. బ్యాలెట్ పేపరు సరైన పద్ధతిలో మడత పెట్టి బాక్సులో వేయించాలని సూచించారు. సాధారణ ఎన్నికల మాదిరిగా అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. మొత్తం 38 ప్రదేశాలలో 90 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన ఓ.పి.లు, ఎ.ఓ.పి.లు , అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి మొత్తం 1,500 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో ఒక పి.ఓ, ఇద్దరు ఎ.పి.ఓలు, మరో ఇద్దరు సిబ్బంది ఉంటారని, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన వారికి నీడ, నీరు తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికలు సజావుగా నిర్వహించాలన్నారు. అన్ని రూట్లకు స్కూలు బస్సులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మురళి, మాస్టర్ ట్రైనర్లు పూర్ణచంద్రరావు, అరుణ్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లను విజయవంతం చేద్దాం..



పల్నాడు జిల్లా : జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్.పి కంచి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లో కోటప్పకొండ తిరునాళ్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్.అండ్. బి అధికారి రాజా నాయక్ మాట్లాడుతూ 21 నుంచి తిరునాళ్లలో బారికేడ్లు నిర్మిస్తామని, రహదారులు విస్తరణ, పెండింగ్ రిపేర్ పనులు వంటివి పూర్తి చేశామన్నారు. మరో 3 రోజులలో అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు, గ్రావెల్ ప్యాచ్ వర్కులు, జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు. డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ బి.రవి మాట్లాడుతూ కొండ దిగువ నుంచి పై వరకూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 108 వాహనాలు, క్యూలైన్ల వద్ద, మెట్ల మార్గంలో, కొండపైన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు,. నడవలేని వారి కోసం స్ట్రక్చర్లు, వీల్ చైర్లు, సీపీఆర్ కిట్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ట్రాన్స్ పోర్ట్ అధికారులు 8 ప్రోక్లైన్లను ఏర్పాటు చేశామన్నారు. కోటప్ప కొండ తిరునాళ్ళకు ట్రాక్టర్ పై వచ్చే భక్తులు పరిమిత సంఖ్యలో వచ్చేలా పలుచోట్ల తనిఖీలు ఏర్పాటు చేశామని, ప్రజలకు ముందస్తుగానే సమాచారం అందించామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు 550 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, కొండ దిగువ నుంచి 85 బస్సులు పైకి నడుపుతున్నట్లు తెలిపారు. అదనపు వాహన డ్రైవర్లు, మెకానికులు, భారీగా ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్. డబ్ల్యు.ఎస్) అధికారులు 5 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు 6 చోట్ల,11 టీములను ఏర్పాటు చేశామన్నారు, 130 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలూ నీటి సరఫరా అందించేందుకు క్లోరినేటెడ్ ట్యాంకులను 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేశామని, నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. హై టెన్షన్ విద్యుత్ లైన్లను ప్రభలకు ఆటంకం లేకుండా చేశామని, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డి.పి.ఓ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కొండ పరిసర ప్రాంతాన్ని పది జోన్లుగా విభజించి 1300 మంది స్వీపర్లతో పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. పౌరాణిక, సాంఘిక నాటకాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకొని, అధికారు లందరితో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు సూచించారు. జిల్లా ఎస్.పి కంచి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరుణాళ్ళ నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కోటప్పకొండను సందర్శించి చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

బడ్జెట్లో అంగన్‌వాడీలకు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

బడ్జెట్లో అంగన్‌వాడీలకు నిధులు కేటాయించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన పల్నాడు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీల 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి గ్రాట్యూటి ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ఉన్న మినీ సెంటర్లు అన్నింటినీ మెయిన్ సెంటర్లగా మార్పు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధికార సర్వేలో అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగించి అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా అమలు చేయాలని అన్నారు. డ్యూటీలో ఉండి చనిపోయిన అంగన్వాడీల కు దహన సంస్కారాల ఖర్చు రూ.20,000 ఇవ్వాలని.. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మె కాలం లో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న అంగన్వాడి సెంటర్ల అద్దె, టి ఏ బిల్లులు వెంటనే ఇవ్వాలని, అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు కనీసం సంవత్సరానికి మూడు నెలలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రీ స్కూలు అమలు చేయాలని, ప్రీ స్కూల్ పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లలో ఉండేలా జీవో విడుదల చేయాలని కోరారు. పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఎస్.కె సుజాత అధ్యక్షత వహించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.అహల్య, పద్మ, భవాని, సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యారోగ్యశాఖాధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గియాన్ బరే సింట్రోమ్ (జీ.బీ.ఎస్) కేసుల నమోదు, కలకలం దృష్ట్యా నియోజకవర్గ వైద్యారోగ్య శాఖాధి కారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ప్రజలకు తగుసూచనలు సలహాలు అందించాలని శాసనస భ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్రలో కలకలం సృష్టించిన సింట్రోమ్ ప్రభావం, ఏపీలోనూ కనిపిస్తోందని ఈ నేపథ్యంలో పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, ప్రజల్ని అప్రమత్తం చేసి, సింట్రోమ్ లక్షణాలపై వారికి అవగాహన కల్పించాలని పుల్లారావు ఆదేశించారు. ప్రజలు సింట్రోమ్ గురించి తెలుసుకొని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజారోగ్యం విషయంలో కూటమిప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటోందని, సింట్రోమ్ వ్యాప్తిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే వైద్యశాఖతో పాటు అనుబంధ శాఖల్ని అప్రమత్తం చేశారన్నారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు.. పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.

పెన్షనర్ల బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావాల్సిన డీఏ, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గాదె రామకృష్ణారావు డిమాండ్ చేశారు. స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వంలో పెన్షనర్లకు ఎంతో నష్టం కలిగిందని చెప్పారు. క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను కూడా తగ్గించి ఎంతో నష్టపరిచారని తెలిపారు. దానిని వెంటనే సరి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షుడు నందా నరసింహయ్య మాట్లాడుతూ.. ఈహెచ్‌ఎస్ కార్డుపై ఉచిత వైద్యం లభించడం లేదని, దానిని తిరిగి యథాస్థితికి పునరుద్ధరించాలని కోరారు. ఇప్పటికీ మూడు డీఏలను ప్రభుత్వం ప్రకటించాలని, పీఆర్సీ కమిషన్‌ను నియమించి వెంటనే ఐఆర్ ప్రకటించాలని కోరారు. ఇకపై ప్రతి నెలా సమావేశంలో డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి వారితో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.చంద్రయ్య, ట్రెజరర్ ఎస్‌కె. గాలిబ్, సహాయ కార్యదర్శి గౌస్ మొహిద్దిన్, అంజయ్య, లక్ష్మణరావు, వెంకటరెడ్డి, నారాయణ, వెలుగొండ రెడ్డి, రవికాంత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడదాం..

ప్రజాశక్తి-పెదకూరపాడు

బాల్యవివాహాలను సమాజం నుంచి పూర్తిగా పారదోలుదామని.. మానవ అక్రమ రవాణా, గృహ హింసను అరికట్టేందుకు నడుం బిగిద్దామని ల్యాంప్ సంస్థ కోఆర్డినేటర్ కొండపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పెదకూరపాడు మండల పరిధిలోని జలాలపురం గ్రామం ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో మై ఛాయిసెస్ ఫౌండేషన్ సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ జ్యోతి పేరుతో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, అక్రమ రవాణా, గృహహింస లేని గ్రామాలే సురక్షిత గ్రామాలుగా పిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా వీటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త మాలతి పలు అంశాలపై వివరించారు. విద్యార్థులకు ఉచితంగా కామిక్ బుక్స్ పంచిపెట్టారు.

పర్యావరణ అభివృద్ధికి గ్రీన్‌లీఫ్ రేటింగ్

అమలు పర్యవేక్షణపై కలెక్టర్ సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

పర్యాటక రంగం అభివృద్ధి కోసం అతిథి గృహాల్లో సురక్షితమైన పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చేందుకు ప్రవేశపెట్టిన స్వచ్ఛత గ్రీన్‌లీఫ్ రేటింగ్ విధానం నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ విధానం జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తాగునీరు, పారిశుధ్యం శాఖ, టూరిజం మంత్రిత్వశాఖ సంయుక్తంగా ఆతిధ్య గృహాలకు స్వచ్ఛత గ్రీన్‌లీఫ్ రేటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పర్యాటక రంగంలో ఆతిధ్యానికి సంబంధించి హెూటళ్లు, లాడ్జిలు, హోమ్ స్టేలు, ప్రార్ధనాలయాలకు సంబంధించిన సత్రాలలో పారిశుధ్య నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా స్వచ్ఛత గ్రీన్‌లీఫ్ రేటింగ్‌ను కేటాయించటం జరుగుతుందన్నారు. ఆతిధ్య గృహాలలో సురక్షితమైన పద్ధతులలో పారిశుధ్య పనులను అమలు చేయటం, ఘనవ్యర్థాలు వేరు చేయటం, ద్రవ వ్యర్థాలు తగ్గించుట, తిరిగి వినియో గించటం, రీచార్జ్ చేయటం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని వినియోగించకుండా, వినియోగించే ప్లాస్టిక్‌ను సక్రమంగా నిర్వహణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట వంటి అంశాలను ఎస్‌జీఎల్‌ఆర్‌ఎస్ కమిటీలు పర్యవేక్షిస్తాయన్నారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం 1లీఫ్, 3లీఫ్, 5లీఫ్ స్టేటస్ కేటాయించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ మెంబరు కన్వీనర్‌గా, జెడ్పీ సిఇఒ, ఎంపీడీవోలు, జిల్లా టూరిజం శాఖ అధికారి సభ్యులుగా కమిటీ ఉంటుందని, డివిజన్ స్థాయిలో ఆర్‌డిఒ చైర్మన్‌గా, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ మెంబరు కన్వీనర్, డీఎల్డీవోలు, ఎంపీడీవోలు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి కమిటీలలో మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారన్నారు. ర్యాంకింగ్‌కు నిర్దేశించిన అంశాలపై షెడ్యూల్ ప్రకారం ఆతిధ్య రంగంలోని ప్రయివేటు అసోసియేషన్లు, ప్రార్ధనాలయాల్లోని సత్రాలకు సంబంధించి దేవాదాయశాఖ, మైనార్టీశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ శిక్షణ అవగాహన కార్యక్రమాలు ఈనెల 28వ తేది నాటికి నిర్వహించాలన్నారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం ఆతిధ్య రంగం వారు వ్యక్తిగతంగా ర్యాంకింగ్‌లు మార్చి 15 తేది నాటికి ప్రకటించుకోవాలని, వాటిని మార్చి 31 నాటికి కమిటీలు పరిశీలన చేయాలన్నారు. ఏప్రిల్ 30 నాటికి జిల్లాలో కనీసం అయిదు ఆతిధ్య వసతి గహాలకు ర్యాంకింగ్ ఇవ్వాలని, 2025 అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలోని 1000 ఆతిధ్య వసతి గృహాలకు ర్యాంకింగ్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో అర్‌డబ్ల్యుఎస్‌ఎస్‌ఈ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీ సిఇఒ జ్యోతి బసు, ఆర్డీఓ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి శ్రీరమ్య, హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు పి.బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆధార్ కార్డుల్లో తప్పులు సవరించేందుకు మొబైల్ క్యాంపు

ప్రజాశక్తి - దుగ్గిరాల

విద్యార్థులకు శాశ్వత గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు) ఇచ్చే క్రమంలో ఆధార్‌కార్డులో తప్పులు ఉంటే సవరించేందుకు మండలంలోని వివిధ గ్రామాలలో మొబైల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఈ శ్రీనివాసరావు తెలిపారు. 18వ తేదీ కంఠంరాజు కొండూరు ఈమని, 19వ తేదీ పెను మూలి మోరంపూడి, 20తేదీ దుగ్గిరాల మంచికల పూడి, 21వ తేదీ దుగ్గిరాల శంగారపురం, 24వ తేదీ రేవేంద్రపాడు, పేరు కలపూడి, 25వ తేదీ రేవేంద్రపాడు పెద్దపాలెం, 27వ తేదీ చిలువూరు పెద్ద కొండూరు, 28వ తేదీ తుమ్మ పూడి వీర్లపాలెం గ్రామాల లోని సచివాలయ కార్యాలయాలలో మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతి

మాచర్ల : స్థానిక ఎంఆర్‌ఓ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై గుర్తు తెలి యని వ్యక్తి మృతి చెం దారు. సోమవారం మధ్యాహ్నా సమయంలో ప్రధాన రహదారిపై గిలగిల కొట్టుకుంటూ రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తి కింద పడి పోవటాన్ని గమనించిన స్థానికులు 108కి సమాచారం అందజేశారు. అతనిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించేలోపు మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. వయస్సు 50 సంవత్సరాలపైబడి ఉంటుంది. ఒంటిపై చొక్కా లేదు. తెల్లటి కండువాలాంటి గుడ్డ కప్పుకున్నారు. నల్లనిక్కర్ ధరిం చి ఉన్నాడు. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ ఆహారపు అలవాట్లతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ, ఫుడ్ సైన్స్ డైటెటిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ఉజ్వల హోమంలో ఒత్తిడి ఉపశమనంపై పౌష్టిక ఆహార ప్రభావం అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి. భవిత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ వీసీ ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్య వంతంగా జీవించాలని సూచించారు. నేటి యువత ఫాస్ట్ ఫుడ్ కాకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చని చెప్పారు. హెూమ్ నిర్వాహకులు సిస్టర్ రోజ్‌లీనా మాట్లాడుతూ సిఎస్ఆర్ ద్వారా అనేక శిక్షణ కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మండూరు వెంకట రమణ, డాక్టర్ డి. జలజ కుమారి, కౌన్సిలర్ ఎం. రూప, ఫుడ్ సైన్స్ న్యూట్రిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య గంగాధరరావు

టోల్‌ఫ్రీ పేరుతో వాహనదారుల జేబుకు చిల్లు



మాట్లాడుతున్న బాలవెంకట్రావు, నాగేశ్వరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

కాజా టోల్ ప్లాజా వద్ద అధికంగా టోల్ ఫ్రీ వసూలు చేయటాన్ని ప్రయాణికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ టి. బాలవెంకట్రావు, ప్రధాన కార్యదర్శి నన్నపనేని నాగేశ్వరరావు ప్రశ్నించారు. సోమవారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో ఏరన్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాజా టోల్‌గేట్ వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అనేక పోరాటాలు చేశామన్నారు. రోడ్డు పనులు చేయకుండానే కర్నూలు జిల్లాకి చెందిన సాయి ఎంటర్‌ప్రయిజెస్‌కు కాంట్రాక్ట్ ఇచ్చారనీ, వారు వెంటనే టోల్‌చార్జ్ పెంచటం సరైంది కాదని ఆయన అన్నారు. టోల్‌ఫీజు పెంచడం వల్ల విజయవాడ, గుంటూరు పరిదిలో టోల్‌పే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధన మేరకు 79 కిలోమీటర్ల దూరంలో ఉండకూడదు. గతంలో రూ.150 ఉండే నెలవారీ టోల్‌పాస్ మంగళగిరి వాహనాలకు ప్రస్తుతం రూ.340లు చేయడాన్ని నిరసిస్తూ పోరాటం చేస్తామన్నారు. గుంటూరు విజయవాడ మధ్యలో టోల్ గేట్ తొలగించాలని డిమాండ్ చేశారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టకుండా టోల్ ఫ్రీ వసూలు చేస్తున్నారనీ, వాహనదారుల నుండి రోడ్‌టాక్స్‌లు, పెట్రోల్‌పై టాక్స్‌లు వసూలు చేస్తున్నారని దీనిపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని నాగేశ్వరరావు తెలిపారు.

మిగిలిన భోజనం నిరుపేదలకు అందించండి

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్



వృద్ధురాలికి అన్నం పెడుతున్న సభ్యుడు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఏదైనా ఫంక్షన్‌లలో మిగిలిపోయిన ఆహార పదార్థాలు నిరుపేదలకు అందించాలని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ టీం సభ్యులు తెలిపారు. ఆకలిని గుర్తించి నిరుపేదలకు ఆ భోజనం అందేలా సహకరించాలని వారు కోరారు. పట్టణంలోని రాఘవేంద్ర హాస్పిటల్ , డాక్టర్ రాఘవేంద్ర నూతన గృహప్రవేశం కార్యక్రమంలో దాదాపు 100 మందికి సరిపడా అన్నం మిగిలింది. సమాచారాన్ని రాంబాబు మెస్ ప్రొపయిటర్ ద్వారా తెలుసుకున్న మన పొందూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆ భోజనాన్ని పొన్నూరు పట్టణంలోని 24వ వార్డు వద్ద పేదవారికి అందించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ తెలిపారు. ఎవరైనా కూడా మీ మీ ఫంక్షన్‌లో భోజనం మిగిలిపోతే వృధాగా పడేయకుండా 8333089722నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

సైబర్ సెక్యూరిటీ డ్రగ్ అబ్యూస్, ఈవ్ టీజింగ్, ఉమెన్ ట్రాఫికింగ్‌పై సోమవారం స్థానిక ప్రభుత్వ మహిళా ఒకేషనల్ కాలేజిలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసుశాఖ సైబర్ సెల్ ప్రతినిధులు హాజరై సోషల్ మీడియా క్రైమ్స్ గురించి వివరిస్తూ మహిళలు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులు హ్యాక్ చేయటానికి అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. హ్యాక్ చేసినట్లు గుర్తిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫోన్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటారన్నారు. మోటివేషనల్ స్పీకర్ ఎస్.అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆర్థిక స్థోమతను దృష్టిలో ఉంచుకొని, అతి ఖరీదైన వస్తువులు కొనివ్వాలని ఒత్తిడి చేయవద్దని కోరారు. స్టెప్ మేనేజర్ బి.రాధిక మాట్లాడుతూ యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ద్వారా యువత కోసం చేపడుతున్న కార్యక్రమా లను వివరించారు. కార్యక్రమంలో స్టెప్ సూపరింటెండెంట్ తన్నీరు శ్రీనివాసరావు, అధ్యాపకులు బి.నాగమణి, శారద, సుశీల పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సైబర్‌సెల్ సిబ్బంది



రామకృష్ణ దంపతులను సన్మానిస్తున్న న్యాయవాదులు

ప్రమోషన్ పొందిన న్యాయమూర్తికి సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తించి ఒంగోలు కోర్టు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతిపై వెళుతున్న రామకృష్ణని అభినందించేందుకు ఆదివారం రాత్రి మంగళగిరి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి రమేష్‌బాబు పాల్గొని రామకృష్ణతో తన ప్రయాణం గురించి చక్కగా వివరించారు. పలువురు సీనియర్ న్యాయవాదులు రామకృష్ణ సేవలను కొనియాడారు. రామకృష్ణ వారి అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.బాల మురళీ కృష్ణ, ఉపాధ్యక్షులు కుడారి శేఖర్‌బాబు, ప్రధాన కార్యదర్శి మాలపాటి సురేంద్ర బాబు, సహాయ కార్యదర్శి డాక్టర్ తాతా సాంబశివరావు, సీనియర్ న్యాయవాదులు లంకా శివ రామప్రసాద్, వాకా రామ గోపాల్ గౌడ్, కోకావెంకట ప్రసాద్, మహ్మద్ షౌకత్‌హుస్సేన్, న్యాయవాదులు పాల్గొన్నారు.



దీక్షల నుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

76వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

కోర్టు తీర్పుల ప్రకారం న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 76వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎస్.కె నూర్జహాన్, ఎస్కే నసీమా, ఎస్ కే కమర్ ఉన్నిష, ఎస్.కె. మాలిన్, ఎస్.కె నసీమునేషా, కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కే స్టీవెన్, కే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, బి అంకయ్య, వై యహోషువ, టి నాగేశ్వరరావు, ఎం గురవయ్య, టి దుర్గా భవాని, ఎం శివకుమారి, సారమ్మ, ఎం శారద, ఎస్కే కాసిం, ఎస్.కె ఇమాంబి, బి జోజప్ప, వి రిబ్కా, వి లక్ష్మి, డి రమణ, బుజ్జి, ఆర్ విజయ్ పిల్, కే జి కే మూర్తి, ఎస్.కె మాసాబి, ఈ చెన్నకేశవులు పాల్గొన్నారు.

19న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల, ఒమేగా హాస్పిటల్స్ సంయుక్తంగా ఈనెల 19న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ రొమ్ము, గర్భాశయ కాన్సర్ల ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఒమేగా హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగకిషోర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ హనీష పోలవరపు వివిధ పరీక్షలు నిర్వహించి కేన్సర్ నివా రణ, చికిత్సపై అవగాహనా కల్పిస్తారన్నారు. 35 సంవత్స రాల వయసు పైబడిన స్త్రీలందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు



శిక్షణలో మాట్లాడుతున్న ఆర్ఒ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు సమన్వయంతో బాధ్యతులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన శిక్షణలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికలు జరిగే ముందురోజు డిస్ట్రిబ్యూషన్ సెంటరు నుంచి పూర్తిస్థాయిలో పోలింగ్ సామగ్రి తీసుకొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లి పోలింగ్‌కు సంబంధించిన పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ రోజు ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి, మొదటి పోలింగ్ అధికారి, రెండవ పోలింగ్ అధికారి, మూడవ పోలింగ్ అధికారిగా నియమించిన ఓపీఓలు వారికి నిర్దేశించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ప్రిసైడింగ్ అధికారి డైరీతో పాటు, ఇతర నాన్ స్టాట్యూటరీ, స్టాట్యూటరీ ఫారాలను సక్రమంగా పూర్తిచేసుకొని, బ్యాలెట్ బాక్స్‌లు సక్రమంగా సీజ్‌చేసి రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలన్నారు. పోలింగ్ మెటీరియల్ తీసుకున్నప్పటి నుంచి తిరిగి వాటిని రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే వరకు ప్రిసైడింగ్ అధికారులు అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులను ఫిబ్రవరి 20వ తేది నాటికి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పోస్టుద్వారాగానీ, స్వయంగా గానీ అందించాలని చెప్పారు. దరఖాస్తులు అందించిన వారి చిరునామాకు పోస్టల్ బ్యాలెట్ మెటీరియల్ పోస్ట్ ద్వారా అందిస్తామని, ఓటు నమోదు చేసి పోస్టల్ బ్యాలెట్ కవర్లు మార్చి 2వ తేది నాటికి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరేలా పోస్ట్ చేయాలని సూచించారు. సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ పోలింగ్ మెటీరియల్ తీసుకునేటప్పుడు, పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి అన్ని అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించుకోవాలన్నారు. సమావేశంలో ప్రిసైడింగ్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్లు నిర్వర్తించాల్సిన విధులు, బ్యాలెట్ బాక్సులు ఓటింగ్‌కు సిద్ధం చేసే విధానం, సీల్ వేసే విధానంపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియో చిత్రాల ద్వారా స్వయంగా బాలెట్ బాక్స్ తో సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణలో డిఆర్ఒ ఎన్.ఎస్‌కె ఖాజావలి, ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ పదవి టిడిపి పరం

- ఉన్నం భారతి ఏకగ్రీవవం
- ఎన్నికకు 15 మంది గైర్హాజరు
- టిడిపిలోకి చైర్మన్ సహా 15 మంది వైసిపి కౌన్సిలర్లు





ధ్రువపత్రంతో ఉన్నం భారతి, టిడిపిలో చేరిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడి తీవ్ర చర్చాంశనీయంగా మారిన పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్-2 ఎన్నికకు సోమవారం తెరపడింది. ఆ పదవిని టిడిపి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. 17 మంది సభ్యుల ఆమోదంతో 30వ వార్డు కౌన్సిలర్ ఉన్నం భారతి ఎన్నికయ్యారు. కౌన్సిల్‌లో టిడిపికి బలం లేకపోయినా వైసిపికి చెందిన కొంతమంది కౌన్సిలర్లతో మంతనాలు జరిపారు. మరికొంత మందిని పట్టణంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో రెండ్రోజులపాటు ఉంచి సోమవారం ప్రత్యేక వాహనాల్లో మున్సిపల్ కార్యాలయానికి తెచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాలులో పల్నాడు జిల్లా జెసి సురజ్ ధనంజయ్ గనోరే పర్యవేక్షలో రిటర్నంగ్ అధికారి అయిన ఆర్‌డిఒ మురళీ ఎన్నిక నిర్వహించారు.

తొలుత వైసిపికి చెందిన 11 కౌన్సిలర్లను టిడిపి నాయకులు ప్రత్యేక వాహనాల ద్వారా మున్సిపల్ కార్యాలయం వద్దకు తెచ్చారు. మరో ఐదుగురు మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుతో కలిసి వచ్చారు. ఎన్నిక ప్రారంభం కాగానే 28వ వార్డు కౌన్సిలర్ గర్రె నాగేశ్వరావు వైస్‌ఛైర్మన్‌గా ఉన్నం భారతిని ప్రతిపాదించగా 20వ వార్డు కౌన్సిలర్ కొత్త తులసి సౌజన్య మద్దతు తెలిపారు. మిగిలిన సభ్యులు ఆమోదం తెలపడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్‌ఒ ప్రకటించి ధ్రువపత్రం అందజేశారు. 32 మంది కౌన్సిల్ సభ్యుల్లో చైర్మన్‌తోపాటు 1, 4, 5, 6, 11, 17, 18, 20, 21, 26, 27, 28, 30, 31, 32, 33 కౌన్సిలర్లు ఎన్నికకు హాజరవగా మరో 15 మంది హాజరు కాలేదు.

చైర్మన్ సహా 15 మంది టిడిపిలోకి

మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుతో సహా 15 మంది వైసిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం పట్టణంలోని టిడిపి కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే యరపతినేని సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. వీరిలో నాగోజు పద్మావతి (26వ వార్డు), పోలు శ్రీనివాసరెడ్డి (4వ వార్డు)కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాలుగేళ్ల క్రితం మీరు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారని, అప్పుడు మేమే ప్రతి పక్షంలో ఉన్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటి వరకూ అధికార పార్టీ కౌన్సిలర్లగా ఉండి కూడా నిధులు సమీకరించుకోలేకపోయారని, ఇప్పుడు ఏ సమస్య ఉన్నా ఆ పనులు చేయిస్తామని చెప్పారు. ప్రతివార్డుకూ కృష్ణా జలాలు అందించేందుకు నిధులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. బైపాస్‌కు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని, పార్కు ఏర్పాటుకు కృషి చేస్తామని, పెండింగ్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం పట్టణ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కాగా పట్టణ అభివృద్ధి కోసమే తాము టిడిపిలో చేరినట్లు చైర్మన్ సుబ్బారావు చెప్పారు. పదవుల కోసం చేరలేదని, దీనిపై ఎవరేమీ అనుకున్నా పర్వాలేదని అన్నారు.

కూటమి ప్రభుత్వం అరాచకం : మహేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ ఎన్నికల్లో అనైతిక గెలుపు కోసం కూటమి ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి విమర్శించారు. నరసరావుపేటలోని తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నిక జరిగిందని, పోలీసులను అడ్డం పెట్టుకుని దాడులు, దౌర్జన్యాలు కిడ్నాప్‌లు పదవి దక్కించుకున్నారన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ సైదావలికి సెల్యూట్ చేస్తున్నానని, బెదిరింపులకు, దాడులకు పాల్పడిన వారిని, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులను, అధికారులను, ప్రజా ప్రతినిధులను వదిలిపెట్టబోమని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురై టిడిపిలో చేరిన కౌన్సిలర్ల వల్ల వైసిపికి నష్టమేమీ లేదన్నారు.



సెంటర్ ప్రారంభోత్సవంలో విద్యాసాగర్, వీసీ తదితరులు

విజ్ఞాన్స్‌లో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ (సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ అటానమస్ సిస్టమ్స్)ను ఎస్ఇసి ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.విద్యాసాగర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఈ డ్రోన్ టెక్నాలజీ సెంటర్‌ను హైదరాబాద్‌లోని ఎస్ఈసీ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, పరిశోధనలను అభివృద్ధి చేస్తూ, పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అందించేందుకు ఓ మంచి వేదికగా నిలుస్తుందన్నారు. దీని వల్ల ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ ఈసెంటర్ వలన విద్యార్థులకు డ్రోన్ డిజైన్, ప్రోగ్రామింగ్, డ్రోన్ల వినియోగంపై శిక్షణ అందిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో హ్యాండ్స్-ఆన్ అనుభవం కల్పించేందుకు ల్యాబ్ సౌకర్యాలు, విద్యాపరమైన కోర్సులు, వర్క్ షాప్‌లు నిర్వహిస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఆటానమస్ నావిగేషన్, రిమోట్ సెన్సింగ్‌పై ప్రత్యేక కోర్సులను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో వర్క్‌షాప్‌లు, సెమినార్లు, అతిథి ఉపన్యాస కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులకు కొత్త డ్రోన్ ఆధారిత స్టార్టప్‌లను ప్రారంభించేందుకు మద్దతును అందిస్తామన్నారు. పరిశ్రమలతో కలిసి కొత్త డ్రోన్ సొల్యూషన్‌ల అభివద్ధికి కషి చేస్తామన్నారు. డ్రోన్ టెక్నాలజీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో సహకారానికి తోడ్పడతామన్నారు. విద్యార్థులకు పోటీలు, హ్యాకథాన్‌లు నిర్వహించి శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎంఎ ఫలితాలపై మాస్టర్‌మైండ్స్ విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సిఎంఎ ఫైనల్, ఇంటర్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు సాధించిన సందర్భంగా సోమవారం నగరంఓల విజయోత్సవ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని క్యాంపస్ ఇన్‌ఛార్జి వై.శ్రీనివాసరావు, ఆంజనేయ విజయ్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. సిఎంఎ ఫైనల్ ఫలితాల్లో ఆలిండియా 1వ ర్యాంకు, 2వ ర్యాంకు, 5వ ర్యాంకు, సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో ఆలిండియా 4వ ర్యాంకు, 10వ ర్యాంకు సాధించి చరిత్ర సృష్టించారన్నారు. 10 లోపు 5 ర్యాంకులు, 50 లోపు 30 ర్యాంకులు మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. ఈ విజయంతో మాస్టర్‌మైండ్స్ కామర్స్ కోర్సుల ఫలితాలలో మరోసారి తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకుందని చెప్పారు. అనంతరం బ్రాడీపేటలోని కళాశాల ప్రాంగణం నుండి శంకర్‌విలాస్ సెంటర్, లాడ్జి సెంటర్ మీదుగా తిరిగి క్యాంపస్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులను, సిబ్బందిని, విద్యార్థులను మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం అభినందించింది.



ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

ఎడిసి అధికారులతో ఇజ్రాయెల్ ప్రతినిధుల భేటీ



ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతిలో అంతర్జాతీయ గార్డెన్ సెంటర్ నెలకొల్పే అంశంపై ఇజ్రాయెల్ ప్రతినిధుల బృందం విజయవాడలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎడిసి) అధికారులతో సోమవారం భేటీ అయ్యింది. ఒక దేశ శీతోష్ణస్థితిని బట్టి అక్కడ పెంచగలిగే వివిధ రకాల పండ్లు, పూలు, కూరగాయలు వంటి వృక్షజాలాన్ని, సాధించిన అవిష్కరణలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అమరావతిలో అంతర్జాతీయ గార్డెన్ సెంటర్ ఏర్పాటుపై వారి ప్రతిపాదనలను వివరించారు. ఈ భేటీలో గ్రీన్ టెక్ లిమిటెడ్ ఇజ్రాయెల్ ప్రతినిధులు డాక్టర్ డేవిడ్ మిజ్రహి, ప్రశాంత్, కిషోర్, ఎడిసి హార్టికల్చర్ హెడ్ వి.ధర్మజ, అర్బన్ ప్లానింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్ అండ్ డిజైన్ హెడ్‌లు పి.సురేష్‌బాబు, కెవి గణేష్‌బాబు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం



ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాల పురుషుల హ్యాండ్ బాల్ పోటీలను వర్సిటీ క్రీడా ప్రాంగణంలో దూరవిద్య కేంద్రం ఇన్‌ఛార్జి డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, టోర్నమెంట్ ప్రెసిడెంట్ ఎ.ప్రమీలరాణి అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్య డైరెక్టర్ పిపిఎస్.పాల్‌కుమార్ మాట్లాడుడారు. వర్సిటీ పరిధిలోని 10 కళాశాలల జట్లు రెండ్రోజులపాటు పాల్గొనే ఈ పోటీల్లో ర్శిటీ వ్యాయామ విద్య కళాశాల, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, ఏబీఆర్ డిగ్రీ కళాశాల, కందుకూరులోని శ్రీగుప్తా డిగ్రీ కళాశాల జట్లు లీగ్ దశకు చేరుకున్నాయి

బిఇడి పరీక్షల టైం టేబుల్ విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బి.ఇ.డి. మొదటి సెమిస్టర్ విద్యార్థులకు వచ్చేనెల 6 నుండి 12వ తేదీ వరకు పరీక్షలుంటాయని వర్సిటీ పరీక్షల నిర్వహణ నియంత్రణాధికారి ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు టైం టేబుల్‌ను సోమవారం విడుదల చేశారు. రెగ్యులర్, సప్లిమెంటరీ, బి.ఇ.డి. స్పెషల్ ఏడ్యుకేషన్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 1, 2, 3 పేపర్లకు పరీక్షలు ఉంటాయని, మధ్యాహ్నం 2 గంటల నుండి 3.30 గంటల వరకు 4, 5, 6 పేపర్ల పరీక్షలు ఉంటాయని వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏదైనా అసౌకర్యం ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని విద్యార్థులకు సూచించారు.